# ఆడబిడ్డలకు మేనమామ సీఎం కేసీఆర్



త్రిపురారంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి భవాని

- **ఎమ్మెల్యే నోముల భగత్ సతీమణి భవాని**

త్రిపురారం, నవంబర్ 13: ప్రతి ఇంటి ఆడబిడ్డల మేనమామ సీఎం కేసీఆర్ అని నాగార్జునసాగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి నోముల భవాని అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద రూ.1,00,016ను సీఎం కేసీఆర్ అందిస్తున్నారని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గం 2018 తరువాత అభివృద్ధి చెందిందని అన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే నోముల భగత్ కుమార్ కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నిడమనూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి, సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కామెర్ల జానయ్య, జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మహిళ అధ్యక్ష, కార్యదర్శులు మాద ధనలక్ష్మీ, గగ్గనపల్లి వనజ, మండల అధ్యక్ష, కార్యదర్శులు బహునూతల నరేందర్, వెంకటాచారి, చింతకాయల యాద య్య, పడిశెల చంద్రకళ, నాగమణి, శ్యాంసుందర్‌రెడ్డి, కృష్ణ, జెర్రిపోతుల నాగయ్య పాల్గొన్నారు.

# మైనార్టీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- **ట్రైకార్ ఛైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్**



సమావేశంలో మాట్లాడుతున్న ట్రైకార్ ఛైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

త్రిపురారం, నవంబర్ 13: మైనార్టీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ట్రైకార్ ఛైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అనారు. సోమవా రం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ మైనార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మైనార్టీల సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సా ధ్యమని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మైనార్టీల కోసం మైనార్టీ గురుకుల పాఠశాలలు, మైనార్టీ లోన్స్ అందిస్తుందని పేర్కొన్నారు. త్రిపురారం మైనార్టీ సెల్ అధ్యక్షుడు దస్తగిరి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. నిడమనూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండ లాధ్యక్షుడు నరేందర్, నాయకులు అబ్బాస్, బషీర్, ఖాసీం, గౌస్, బాబుద్దీన్, సలీం, రసూల్, మన్సూర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి**

త్రిపురారం: హాలియా మండల కేంద్రంలో మంగళవారం జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ట్రైకార్ ఛైర్మన్ రాంచందర్‌నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ నాగార్జునసాగర్ నోముల భగత్ గెలుపుకోసం ప్రజా ఆశీర్వాద సభకు విచ్చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయడానికి ప్రజలు స్వచ్ఛందంగా ఈ సభకు తరలిరావాలని కోరారు. బహునూతల నరేందర్, మర్ల చంద్రారెడ్డి, కామెర్ల జానయ్య, శ్రీనివాస్‌రెడ్డి, దస్తగిరి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శ్రవణ్, జానపాటి సతీష్ పాల్గొన్నారు.

# సొంత గూటికి బీఆర్‌ఎస్ నాయకులు

హాలియా, నవంబర్ 13: కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మి ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు తిరిగి సొంతగూటికి వస్తున్నారు. సోమవారం త్రిపురారం మాజీ ఎంపీపీ దూళిపాల దనమ్మరామచంద్రయ్య, కంపసాగర్ సర్పంచ్ అడివయ్య హాలియాలో ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రిపురారం మండలంలోని కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలకు నమ్మి బీఆర్‌ఎస్ వీడి కాంగ్రెస్‌లోకి చేరినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని భావించి తిరిగి బీఆర్‌ఎస్ పార్టీలోకి వచ్చినట్లు వారు చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో రెండు రోజులు కూడా ఉండలేకపోయామని పేర్కొన్నారు. తిరిగి బీఆర్‌ఎస్‌లోకి చేరడం తమకు ఆనందంగా ఉందని అన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులంతా తిరిగి బీఆర్‌ఎస్‌లోకి రావాలని వారు కోరారు.

# బీఆర్‌ఎస్ పాలనలోనే అన్ని రంగాల అభివృద్ధి

- **ఎన్నికల వేళ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్**
- **కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలి**
- **బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్**
- **అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లోకి చేరికలు**



తిరుమలగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, పక్కన ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ ఛైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

తిరుమలగిరి(సాగర్), నవంబర్ 13: సీఎం కేసీఆర్ నాయకత్వంలో నాగార్జునసాగర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో సోమవారం బీఆర్‌ఎస్ సన్నాహాక సమావేశంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ ఛైర్మన్ రాంచందర్‌నాయక్ పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. ఈ నెల 14న హాలియాలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా రానున్నారని తెలిపారు. ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. లక్ష మందితో బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న తండాలను పంచాయతీలు చేశారని, రెండు మున్సిపాలిటీలను ఏర్పాటుచేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

**ఎన్‌ఎస్‌పీ క్వార్టర్స్ కేటాయించడం హర్షణీయం**

సాగర్ ఎన్‌ఎస్పీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న వారికే క్వార్టర్స్‌ను కేటాయించడం హర్షణీయమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ గిరిజ నులకు మాయమాటలు చెప్పి ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకు న్నారని, వారికి చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. మంగళవారం జరిగే ప్రజాఆశీర్వాద సభకు అభిమానులు, నియోజకవర్గ ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, జడ్పీటీసీ సూర్యభాష్యనాయక్, ఆప్కాబ్ మాజీ ఛైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త కడారి అంజయ్య యాదవ్, ఎంపీపీ సలహాదారుడు ఆవుల పురుషోత్తం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య, ఏఐబీఎస్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావునాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు బిక్షానాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల నాసర్‌రెడ్డి, నాయకులు చవ్వా నాసర్‌రెడ్డి, పెద్దిరాజు, అంజిరెడ్డి, ఏడుకొండలు, వెంకట్‌రెడ్డి, కోటిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

**పదేండ్ల క్రితమే కాంగ్రెస్‌ని తిరస్కరించారు**

హాలియా: పదేండ్ల క్రితమే దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారని ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆదివారం హాలియాలోని క్యాంప్ కార్యాలయంలో పలువురు బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరారు. త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి సర్పంచ్ ఠాకూర్ బాలరాణిబాయ్ రాజారాంసింగ్‌తో పాటు మరో 150కుటుంబాలు, తిరుమలగిరి సాగర్‌కి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, హాలియా మున్సిపాలిటీలోని 12వ వార్డుకు చెందిన 25మంది యువకులు, అనుముల మండలం హాజారిగూడేంకు చెందిన 30కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే భగత్ బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి నిరోధక పార్టీ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా విజ యం బీఆర్‌ఎస్ పార్టీదేనని దీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు. కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారిలో మత్స్య సహకార సంఘ ఛైర్మన్ ముత్తయ్య, విద్యాకమిటీ ఛైర్మన్ ఇరిగి బిక్షం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండ రమేశ్, గడ్డం అచ్చిరెడ్డి, ఇరిగి శ్రీనివాస్‌తో పాటు మరో 50కుటుంబాలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. జెడ్పీ వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ ఛైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, అనుముల ఎంపీపీ సుమతీపురుసోత్తం, నిడమనూరు వ్యవ సాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండలశాఖ అధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, పాక్స్ ఛైర్మన్ గుండెబోయిన వెంకటేశ్వర్లు, విద్యకమిటీ ఛైర్మన్‌అంబటి చంద్రశేఖర్, మార్కెట్ డైరెక్టర్ పోశం శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు కుంటి గోర్ల పాపయ్య, కామర్ల జానయ్య, పిఏసీఎస్ డైరెక్టర్ గుండె బోయిన రామయ్య, దేవస్థాన కమిటీ ఛైర్మన్ రాయనబోయిన రామలింగయ్య, బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి ఎన్నమల్ల సత్యం, జలీల్ ఖాన్, సింగం అంజయ్య, రవి, అంబటి శ్రీను, కరుణాకర్‌రెడ్డి, ఉపేందర్ రెడ్డి, రామకృష్ణ, మైనార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ హాలీం, అంజత్‌ఖాన్, షేక్ జానీ, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

**తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవు**

గుర్రంపోడు : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు, వట్టికోడు, పిట్టలగూడెం, చామలోనిబావి, కాచరం, తానేదార్‌పల్లి చెందిన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు కుప్ప చెన్న కేశవులు, దేవరకొండ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ కుప్ప నాగరాజు, బీజేపీ నాయకులు, యువకులు బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే భగత్ బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. తెలంగాణ అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా కూడా అమలు కావడం లేదని తెలిపారు. అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సాయల రవి, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్య క్షుడు వెలుగు రవి, పీఏసీఎస్ ఛైర్మన్ ఆవుల వెంకన్న యాదవ్, దోటి చంద్రమౌళి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



గుర్రంపోడులో బీఆర్‌ఎస్‌లోకి చేరిన వారితో ఎమ్మెల్యే భగత్‌కుమార్



అనుముల మండలం హాజారిగూడెం గ్రామస్తులతో ఎమ్మెల్యే నోముల భగత్

# భగత్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

త్రిపురారం, నవంబర్ 13: నాగార్జునసాగర్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్‌ను గెలిపించాలంటూ అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇం టింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్లతో పాటు గురుకులాల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుంది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు